తుక్కు ముక్కల హక్కు చిక్కు

= శ్రీ భమిడిపాటి కామేశ్వరరావు =

మా నవరసపురంలోకల్లా మా సమాజం నమోనా జ్ఞానదీపం. దీళ్లో అల్పు లుండరని తెలియడానికి దీన్ని అతీతాంధ్ర సమాజం అన్నారు. ఇందులో ప్రతీసభ్యుడూ విద్యలో అయితేమి, లేక చేవిద్యలో అయితేమి, ఉద్దండుడే. నిర్వాహకవర్గంలో పని పీలుకోసం తొమ్మండుగురినే ఉంచారు. వీళ్లంతా పిడుగులే. అధ్యక్షుడూ, ఉపాధ్యక్షుడూ, అతిజన, మహాజన, తర్జన, భర్జన, గోరోజన, నిరంజనులూ-అన్నట్టు నేనూనూ! తమదగ్గిర అబద్ధం ఏందుకు, కార్యదర్శిని నేనే! మంత్రిత్వం నాదే- చెప్పకపోడమే! అయ్యా! మాతొమ్మండుగుర్నీ నవనిధులన్నా, నవగ్రహాలన్నా కూడా లోపమే గాని పాపం లేదు, ఏమనుకున్నారో! విలాసం, వినోదం, కాలక్షేపం, ఆటలూ, ఆరగింపూ, భోగమూ ఇవిమాత్రం వినయపూర్వకంగా సమాజాదర్శాలుగా పెట్టుగుని, ఇవి సాధించుగోడంలో అవుతూండే ఖర్చుకి ఎంతమాత్రమూ వెనుతియ్యని యథాశక్తిస్వార్థత్యాగం చేస్తూ, చుట్టుపట్ల ఉండే ఆంధ్రమూర్ఖుల్ని (మాసమాజంలో సభ్యులు కానటువంటి ఏకొన్నిరకాలోతప్ప తక్కిన అందర్నీ అన్నమాట!) జ్ఞానవంతుల్నిగా చెయ్యడానికి అంతా కంకణం కడితేగాని లాభం ఉండదని ఉరమగలవాళ్లచేత ఉపన్యాసా లిప్పించడంలో మా దేశసేవ ప్రకటించుగుంటూ, మేం తంటాలుపడుతూం టాము. గతించిన వార్షికోత్సవానికి సమావేశం జరపడానికి మేం చేసిన ఆలోచనా, పడ్డ పాట్లూ, అర్హుల్ని సమ్మానంచెయ్యడానికి (—ఇది సమ్మానయుగం అన్నారు పెద్దలు!) మేం వెచ్చించిన బుద్ధీ, 'జయప్రదం'గా (అనగా మరోళ్లకీ ఇంకోళ్లకీ జయం ప్రసాదించేరకంగా) సమావేశం జరిగిన వార్త ప్రకటనచెయ్యడంలో మేం పడ్డ జాగర్తా, అయినాసరే చివరకి మాకొచ్చిన నిష్ఠూర్యమూ, ఈసంగతులు కొంచెం మనవిచేస్తాను! గమనించి న్యాయం విచారించండి. పుణ్యానికి పోతే పాపం ఎదురవడం అన్నా, డబ్బిట్టి తద్దినం కొనుక్కోడం అన్నా, ఏడిచిపోతా డని అనర్హుడికి చేసిన సత్కారణం తస్కారణంగా పరిణమించడమన్నా, ఇదవునో కాదో చిత్తగించండి!

వార్షికోత్సవదినం వారంరోజు లుండనగా ప్రణాళికాలోచనగురించి వాహకులం సమావేశం అయినాం. తర్జనభర్జనులుతప్ప తక్కిన ఏడుగురూ హాజరయారు. అధ్యక్షుడే కుర్చీ 'తీసుకున్నారు.' దీర్ఘ చర్చ నడిచింది. ప్రతీతభిసీలూ సమగ్రంగా తలపోశాం. శక్తీ, సామర్థ్యమూ కొలుచుగున్నాం. వీలూ సాలూ గుర్తించుగున్నాం. అగమ్యాలకీ అసాధ్యాలకీ నీళ్లు వొదులుకున్నాం.

అ—వార్షికోత్సవం వచ్చే ఆదివారఁ పీలేమో!

గో—అసలు వచ్చే శుక్రవారం గావునుగా, ఆరోజే పెట్టండి.

నే—శుక్రవారం అయితే అంతా రారు - బహిరంగసభకి!

గో—అంతా ఎవరూ? అసలు బహిరంగసభ ఎందుకూ అని నాప్రశ్న.

ఉ—సరిసరి. మన సంస్థ వెల్లడి నిమిత్తం సభ చేసుగోవద్దూ! ఘోషణ అనేది ఈ రోజుల్లో ఎంతేనా అవసరం. ఘోషణవల్లే ఘోషణ జరగడం!

మ—మనకి ఘోషణ ఎందుకూ?

ఉ—మనం చేస్తూండే దేశసేవ మూర్ఖజనానికికూడా బోధపడగలందులకు.

గో—మన పన్లవల్ల తెలుస్తూనే ఉంటుంది కదా?

అ—నిశ్చయంగా! ఆపన్లన్నీ తిన్నగా తెలియనివాళ్లలో కూడా ప్రచారం చేసి ప్రచలనం కలిగిస్తే ప్రశస్తం కదా!

గో—తెలిసేటట్టు ఒక్క డప్పు వెయిస్తే చాలేమో, టూకీగా వదుల్తుంది!

అ—డప్పు మరీ కఠోరంగా ఉంటుంది. బహిరంగసభే నాజూకరకమైన డప్పు.

ని—జనానికోసం చేసినపన్లు జనానికి తెలియకుండా ఎల్లా ఉంటాయి? దప్పు ఏమనీ?

అ—అబ్బ, కొన్నికొన్ని ఉండవచ్చునండీ! అల్లాంటా కేమిటీ! మనం అంతా ఈసమాజం ఉద్యోగపదవుల్లో ఉండడమూ, వ్యవహరిస్తూండడమూ ఇదంతా ప్రజాబాహుళ్యంలో ప్రకటన కావడం అనేది మనకి ఉత్తరోత్రా శ్రేయస్కరం అవునంటారా, కాదంటారా?

ని—అయితే కావచ్చు కాని మనం జనానికి చేసిందేముందీ?

అ—ఈ దార్ని వెళ్లే గొప్పగొప్ప వక్తల్నీ, కవుల్నీ ఆపి, గంభీరోపన్యాసా లిప్పించలేదా, కావ్యపఠనాలు చెయించలేదా!

ని—ఇప్పించాం, చెయించాం! మనం చేసిం దేముందీ?

అ—ఓయి వెర్రివాడా, అప్పుడు మన పేరు ఎంతమందికి తెలిసిందయ్యా మరీ! మనయాజమాన్యంకింద అవన్నీ జరగనివ్వడంలో మనం ఎంత ఔదార్యం కనపరిచామో, చూడవేమయ్యా? మన ఆసరా లేకపోతే ఆ ఉపన్యాసపు ముక్కలూ పద్యం ముక్కలూ ఎవ్వడేనా మూమాస్తాడా? అయ్యా, బహిరంగసభ తప్పకుండా ఉండాలి. ఓటుకి పెట్టమంటారా?

ని—అవసరం లేదంటూన్నది నేనొక్కణ్నేగా! ఓటెందుకూ? మీదే జయం.

అ—ఇది స్థిరపడ్డది గనక, మరి అధ్యక్షుడు ఎవరూ అనేది ఆలోచించుదాం. ఆంగ్లభాషలో ఉన్న "పలితకేశాల్ని మన్నన చెయ్యవలెను" అనే సామెతని బట్టి, ఒకసారి ఒక తాతని పిలిచాం! ఆయన మన్ని గురించి వణుకుతూ ఒకటోరకంగా పొగిడినా, జనం వినిపించుగోక గోలగానే ఉండిపోయారు. మనకి ఏదేనా విరాళం ఇవ్వకపోతాడా అనుకుని మరోసారి ఒక ధనికుణ్ని అధ్యక్షుడుగా తెస్తే అతగాడు ప్రయాణంఖర్చుకూడా మనదగ్గిర వసూలుచేసుగు పోయాడేగాని గవ్వేనా మనకి రాల్చలేదు. ఇంకోసారి, ఎదురుకోలు సన్మానానికి రెండుమూడువందలుకూడా తగలేసి, ఒక మహాధికార్ని పిలవగా, వాడు మన సమాజానికి సెంటుభూమేనా రుద్రభూముల పక్కనేనా మంజూరుచెయ్యలేదు. వేరే ఒకసారి, ఒక పండితుణ్ణి పిలవగా, ఆఘటం మన్నీ ఊర్నీ కలియగట్టి హడలతిట్టి, ఎవణ్ణీ నోరెత్తకుండా నొక్కేసి, చక్కా పోయాడాయిరి. అందుకని, మనం ఈవిషయం బాగా ఆలోచించాలి.

ని—అన్ని అధ్యక్షులక్షణాలూ మీలోనే ఉన్నాయిగనక, మీరే అంతరంగంలో ఉన్నట్టే బహిరంగంలోకూడా అధ్యక్షుడుగా ఉండరాదూ, ఆపూటా?

అ—మీరు ఇష్టులుగనక అల్లా అన్నారు. కాని బాగుంటుందా మరీ! లోకానికి వెరవద్దూ?

ని—మూర్ఖలోకానికి జ్ఞానబృందం వెరవవలసినపనేమిటీ?

గో—పోనీ, మన సమావేశ అధ్యక్షపదవికి - ప్రజ్ఞలూ, బిరుదులూ, యోగ్యతాపత్రాలూ గుదిగుచ్చి అభ్యర్థుల్ని దరఖాస్తులు పంపుగోమంటే బాగుంటుంది. చిన్న దరఖాస్తుఫీజుకూడా పెట్టచ్చు.

అ—మీరు వికటంగా మాట్లాడకండి.

గో—నే నట్లా మాట్లాడవలిసిన పరిస్థితులు మీరు కల్పించకండి-క్షమించి!

అ—ఇప్పుడు విషయం ఏమిటంటే, బహిరంగసభాధ్యక్షుణ్ణిగా ఎవర్ని పిలిస్తే మనకి లాభమూ అని!

గో—అదేనండి నే చెబుతూన్నదీనూ!

నే—నాదొక మనవి. మన్ని ఏకకుండా, ఉభయఖర్చులూ అతడే పెట్టుగుని, గొప్ప ప్రభుత్వోద్యోగంలో వెనక ఉండడంచేత ఘాటుగా విమర్శించడం మానుకుని, ఇప్పుడు విరమణంలో ఉన్న వారిని వెతికి, రాసి, ఒప్పించి, మీతో చెబుతాను. పేరు వొదిలి పెట్టి తీర్మానం రాయండి.

అ—సరి. మరి కార్యక్రమం నిర్ణయిద్దాం.

మ—సమావేశానికి 'ఓపెనరు'కూడా ఉండద్దూ?

అ—అంత అవసరం లేదండి.

మ—అదేమిటండీ అల్లా సెలవిస్తారూ! 'ఓపెనరు' మామూలు సోడాబుడ్డికే అవసరం అయినప్పుడు, సమావేశానికి అవసరం కాకపోడమేమిటీ!

అ—ఈమధ్య అదో ఫాషన్ అయినా, లేకుండాకూడా బోలెడు సభలు జరిగాయి. మీరు ఊరుకుందురూ! అధ్యక్షుడు దొరకడమే దుర్ఘటం అవుతూంటే, మరోఘటంకూడా దొరుకుతాడు ఓపెనరుగా!

మ—అల్లాయితే సరే, పోనీ కొట్టెయ్యండి, ఎల్లానో అల్లా!

అ—ఊహూ కార్యక్రమానికేనా ఏముందీ! నిరుటి కార్యక్రమం దగ్గిర పెట్టుగోడమున్నూ, అప్పటి అసందర్భప్రమేయాలు ఏమన్నా వుంటే విసర్జించి తాజావి ఏమన్నా అవసరం అయితే తగిలించి గ్రంథం నడపడమున్నూ.

ఇంతలో అర్జెంటుగా "నలుగురు రాజుల" దగ్గిర్నించి అధ్యక్షుడుకి ఆహ్వానం రాగా ఆయనా, సంభాషణలో ఎన్నడూ పాల్గొనక కాఫీమాత్రం గొంటూండే అతిజనుడూ వెళ్లిపోయారు. తక్కిన అయిదుగురం ఉన్నాం. 'కోరం' రెండే! చాలా త్వరగా సమాజకృత్యాలు నెరవేరడానికి 'కోరం' ఒకటిగా ఉంటేనే నయం అనేటువంటి తీర్మానం ఒకటి గోకించడానికి నేను మొదట

పట్టడదాం అనుకుని, అధ్యక్షుడు తను అనవసరం అయిపోయా నని ఇదవుతాడేమో అని మళ్లీ అనుకుని ప్రతివాదన ఉపసంహరించుకుని 'కోరం' రెండుగా లోగడ నిర్ణయింపించాను. అధ్యక్షుడు వెళ్లి పోడంతోటే ఉపాధ్యక్షుడు కుర్చీ అలంకరించాడు—ఇంత మొహం చేసుకుని !

ఉ—సరే. గబగబా చూడండి. మొదట ప్రార్థన. 'జన గణమన......'

ని—తెలుగువాళ్ల ప్రార్థనగా మరోటి ఉంటే నయమేమో!

గో—లక్ష ఉన్నాయి. ఉంటేం, తెలుగువాళ్లందరికీ భర్జిం చేది తెలుగుతో నిమిత్తంలేనిదే అనే సిద్ధాంతం మనం మరిచి పోకూడదు.

ఉ—పోనిస్తురూ, నిరుడుండేదిగా, అదే కానిత్తాం. అయి ద్దానికీ కాన్దానికీ మార్పెందుకూ ?

ని—పోనీ, ఎక్కడేనా అందులో 'ఆంధ్ర' రానీండి. వ్యక్తుల్ని బట్టిగదా సంఘం !

నే—అబ్బ ! సంఘంకోసం వ్యక్తి పోతేమండీ ? అదీకాక, పాడేవాళ్లకి ఇప్పుడు కొత్త అలవాటు ఎల్లా అవుతుందీ! బాగా పాడితే ముక్కలు ఎవైతేం ?

ఉ—అది సరి. అల్లానే ఉంచుదాం. తరవాతి అధ్యక్షు ప్రారంభోపన్యాసం. సరే. పిదప కార్యదర్శి నివేదిక.

నే—సరే, తయారుచేస్తాను.

ని—తెలుగులోనేనాండి ?

నే—సరిసరి. మనం తెలుగువాళ్లమని అమోఘనిదర్శనంగా ఉండడానికోసమేనా అది ఆంగ్లంలో ఉండడం కర్తవ్యం కదండీ ! అప్పుడు గాని నివేదికకి తగ్గ దర్జా, తగ్గ గాంభీర్యమూ ఉండవ్ - అని మీరే అంటారు రేపు.

ని—మూర్ఖజనానికి తెలీయద్దూ !

నే—బొత్తిముక్క తెలీయకూడదు.

ని—మరి సభ ఎందుకూ ?

నే—ఇందులో ఏదో ఉందిరోయ్ అని మూర్ఖులు భయపడే టట్టు భాష ఉన్నప్పుడే మూర్ఖులు దణ్ణంపెట్టి ఒప్పుగునేది, తెలుసా ! అందుకని, ఇంగ్లీషునివేదిక ప్రశస్తం. సంస్కృతనివేదిక కూడా పనిజరుగుతుందిగాని ఇప్పుడు కష్టం. లేటతెలుగుని మూడు ముక్కల్లో సంగతి ఇదీ అని చెప్పండి, 'ఛీత్, ఇదిట్రా' అంటాడు సభ కొచ్చిన ప్రతిమూర్ఖుడూనూ!

ని—అయితే మన సంగతి వెల్లడవడం ఎల్లా?

నే—మన సంగతియొక్క వయినాలు వెల్లడవవుకాని మన సంగతి ఏదో గభీరమైంది ఉందని వెల్లడవుతుందిగా!

ని—చిత్తం. మీయిష్టం. నివేదిక యావత్తూ పదిహేనునిమి షాల్లో అయిపోతుందా!

నే—ఇంగ్లీషులో పది నిముషాలే చాలు—నా ఇంగ్లీషు తమకి చెప్పాలా!

ని—తరవాత సభ ముగియచ్చుగా, మరేముంటుందీ!

నే—ముగియచ్చు. కాని కార్యక్రమం ఇంతే అయితే జనం దండిగా రారు. అసలే రారేమో!

ని—అనేకఅనవసరజనం ఎందుకూ రావడం? ఇష్టులు వస్తారు. చాలదా ?

నే—బహిరంగసభ అని పేరెట్టినా, అంతరంగికులుమాత్రమే అక్కడికి వచ్చి, ఆ వచ్చినవాళ్లుకూడా చెప్పుల్లో కాళ్లెట్టుగుని కూచుంటే, అధ్యక్షుడు నీళ్లుకారిపోతాడు, సభ 'జయప్రదం'గా అయిందని పత్రికకి పంపడానికేనా వీలుండదు.

మ—ఏదో ఆకర్షణ ఉంటేగాని అంతా రారు. బాలా దిగా అంతా వస్తేనే శోభ. లేకపోతే దాగుడుముచ్చీ లాడినట్టుం టుంది.

ని—'అందరూ విచ్చేయప్రార్థితులు' అందాం.

మ—అన్నా సరే రారు. వచ్చినవాళ్లుకూడా, అధ్యక్షుడు ఎల్లా ఉంటాడో చూసేసి, పలుపుల్తో కట్టిపెట్టినాసరే ఆకుక్కండా తెంపుగుని పారిపోతారు.

ని—'జనం' అంటే మీ ఉద్దేశం ఏమిటి?

నే—ఉద్యోగులూ, ఆంగ్లోపాసకులూ, విద్యార్థులూ, విద్యార్థినులూ, పిల్లలూ తల్లులూ, కుంకుమమ్మలూ బోడెమ్మలూ-వీరూ బస్తీలలో సభాజనం! ఆంగ్లకూన్యులు విస్తారం పల్లెలలో సోద్దెం చూడొచ్చే జనం!

ని—వీరందరినీ మన భవనావరణలోకి ఆకర్షించే నిమిత్తం మనకి నిమిత్తంలేని కార్యక్రమం ఇంకా ఉండాలంటారా?

నే—ముఖ్యంగా ఉండాలి!

ని—మన వ్యవహారాలు చూసుగోడానికీ, మన బాధ్యతలు ఎంతవరకు నిర్వహించామో నివేదించడానికీ వీరందర్నీ పోగు చెయ్యడం ఎందుకూ? పెద్దలు నలుగురు చాలరూ?

నే—మీకు ఆంధ్రాభిమానం లేనట్టుందే! అడ్డంగా వాదిస్తు న్నారూ?

ఉ—కొన్నికొన్ని ఆకర్షకాలు ఉండాలండీ నిరంజనం గారూ! మీ రెరగరులెండి. వెనకణ్ణించీ అల్లానే వస్తోంది. వాదూ

క్రియ తెలిసినంతమాత్రాన్ని ప్రతీదాల్లోనూ వాదనకి చోరపడడమేనా! తగ్గండి.

గో—అల్పాహారం పెట్టించండి, అంతా వస్తారు.

ఉ—ఇదా తమ సలహా! వేరే అడగక్కర్లేదు.

నే—చందావసూళ్లు నిత్యఖర్చుకి చాలక ఛస్తున్నాం. మూక జనానికి అల్పాహారాలు కుడానా?

గో—అయితే తమరే సెలవివ్వండి.

గో—దిగ్దంతుల్లాంటి శాస్త్రపండితు లున్నారు. వార్ని సశరీరంగా రమ్మని పిలిపించి జనానికి బోధ చెయించండి.

నే—అంతమందిలో బోధ ఎల్లాగండీ? ఒక మూర్ఖుణ్ని కూచోపెట్టి బోధించేటప్పుడే గురువు చెవుత్రెంపి చేతులో పెడతాడుగదా, నలభైమందిని కూచోపెట్టి బోధ చెయ్యడం చూస్తున్నాం గదా, ఒకే క్షణంలో మహాప్రజకి బోధచెయ్యడం వీలా? బోధనవాసన కొట్టగానే వక్తని దిగు దిగు అని లేవిడీ కొడతారు.

గో—అయినా సరే సమర్థుల్ని తెచ్చి బలవంతాన్ని ఉపన్యాసాలు చెప్పించి మూర్ఖసభ్యుల అజ్ఞానం పోగొట్టి దేశంయొక్క, అనగా నగరంయొక్క, అనగా ఆసభయొక్క సాధారణ జ్ఞానపు మట్టం లేవగొట్టాలి. ఉపన్యసించేవాడు వేదికమీంచి దిక్కపోతే సరీ!

నే—దిక్కపోతే మోసేస్తారు.

ని—పోనీ, మరి ఇతర ఆకర్షణలు ఎమిటీ? మీఊహ కళలా?

నే—అవును. లలితకళ లున్నాయి. కాని వాటిల్లో చెవికి తగిలే కళలు మాత్రమే సభకి మరీ తాజా!

గో—మన తర్జనభర్జన సోదరుల గానం పెట్టించండి.

నే—వాళ్ల గాలిపాట సభకి చాల్తుందా?

గో—చాలకపోతే చందా వెయిద్దాం.

నే—అదికాదయ్యా! వీళ్లపాట సామాన్యప్పాట! అది తెగ ఎరుగుదురు గనక సభ్యులు ఆ గానం మెచ్చకపోతే?

గో—పోలీసుని కాపలా వేసి, మెచ్చుగునేటట్టు లాటీలతో తాళం వెయింతాం.

నే—జనం లేచిపోతే?

గో—ఆవరణ గోడ దాటి వెళ్లిపోడానికి అణా అణా టిక్కట్టు పెడదాం.

నే—ఇంతే మీ సలహాలు.

ని—గాత్రపాటా, యంత్రమా మీ రనేది?

నే—యంత్రమయేది గాత్రమయేది లోగడ ఎంతో కొంతమందిని ఆకర్షించి ఉన్నవాడు— ఎంతో మొహమాటం ఉంటేగాని ఊరికేరాడు. ఉల్నాఘగా వస్తే గాని మనకి 'జయప్రదం' కాదు. పోనీ వోత్రిపుణ్యానికే వచ్చి పాడేవాళ్లని ఒప్పగుందాం అంటే, అప్పుడుకూడా మద్దెల ఫిడేళ్ళలాంటి పరికరాలకి బోలె డివ్వాలి; వచ్చిన జనాని కందరికీ 'క్లోరోఫారం' ఇవ్వాలి.

ని—అయితే ఈమధ్య భరతనాట్యం ఊరేగుతోంది, పెట్టించండి.

నే—అందునిమిత్తంకూడా ఖర్చు తప్పదు. అదీ కుదరదండీ!

గో—ఏదీ కుదరకపోతే, ఎందుకయ్యా నీ కీతాపత్రయం? శ్రమ మరోళ్లదీ పేరు నీదీనా? ఏఖర్చూ కూడదూ? నీసొమ్ము కాదే. సంఘావసరమైన ప్రజ్ఞ గల వ్యక్తిని సంఘం పోషించకపోడం అట్లా ఉండగా, ఆప్రజ్ఞ నేర్చినందుకు శాస్తిగా త్యాగంకూడా వాడే చెయ్యాలనా ఆ రెండూ లేనివాళ్ల వాదన!

నే—కార్యదర్శికష్టాలు తెలుసుగుని మరీ మాట్లాడండి. మీరు కానీ వశూలు ఇవ్వలేదు సరికదా,...

గో—చిత్తం చిత్తం. తమరు అప్రస్తుతాలు రానీకండి. చాలా మట్టుకి వెళుతుంది.

ఉ—స్వామీ, అసలుసంగతి చూడండి. నాకు అర్జెంటు పనుంది. పోతాను.

గో—నాకు అర్జెంటుపని ఎంతమాత్రం లేదుగాని, నేనూ పోతాను. మొదట కాళ్లూ పట్టుకోను, తరవాత పేరూ జ్ఞాపకోను.

(అని వాళ్లిద్దరూ వెళ్లిపోయారు మహాజనుడుగారూ, నిరంజనం గారూ, నేనూ మిగిలాం.)

నే—ఏమయ్యోయ్, మీరేనా ఉండి ఈముష్టికార్యక్రమ నిర్ణయం తుదనెగ్గించాలి.

మ—పోనీ మనవాళ్లచేత ఎదేనా నాటకం ఆడించండి, జనం విరగబడివస్తారు.

ని—నిజమేనండి. మనం విద్యావంతులంగనక, చక్కటి సంస్కృతనాటకం కట్టించండి. బరువుకి బరువూ ఉంటుంది, ప్రతిష్ఠకి ప్రతిష్ఠా ఉంటుంది, ఆనందానికి ఆనందమూ ఉంటుంది. ఒకవేళ మన యత్నం పాడై ప్రదర్శనం ఎంతో ఏడిసినట్టున్నా సరే 'శాకుంతలం' లాంటిది ఆడా లంటాను. చావు తప్పనప్పుడు సరియైనవాడి చేతులో చావమన్నాడు.

నే—నిజమేగాని, మనకి మాటలు తెలియద్దూ, నోరు పెగలద్దూ?

మ—అందుకని, అభినయం ఎక్కువ చేసేసి, మాటలు బాఘా తగ్గించేసి, ఆకాసినీ తెలుగులిపిలో రానేసుగుంటే! మూణ్ణిమిషాల్లో ఆడచ్చు!

నే—అడచ్చు. మీరు దుష్యంతుడు వేస్తారా?

మ—బాబో, అదేమిటండోయి, నేను మాఅమ్మకి ఒక్కణ్ణే కొడుకునిగుడాను.

నే—సంస్కృతనాటకాలు రెండుమూడు హృద్యంగా ఉండేవి ఉన్నా, అసలు ప్లైం లేదండీ! విన్నారా! అదే అసలు ఇబ్బంది. అదోటీనూ, ఇంతా తంటాలుపడి మనం చివరదాకా ఆడినా, నూటికి వెయ్యిమందికి అది తెలియదు.

ని—అయితే, మనం ఇంగ్లీషువాళ్లంగనక ఆంగ్లనాటకం కడితే, చుట్టుపక్కల్నించి ఆంగ్లేయులుకూడా వస్తారేమో!

నే—యాథీగా వస్తార్లెండి, వచ్చి మరి వెళ్లరుకుడానూ! కాని మనకి మాతృభాషాభిమానం లేదని ఎవరేనా అనుకోగల్రుగనక ఇంగ్లీషు మనం మానాలి. సత్తా లేక కాదు, టకటకలాడించెయ్య గలం! తెలుసుగో లేనివాళ్లుకూడా మెచ్చుగుని మరీ పోతారు.

ని—మన కెవరికీ హిందీకూడా రాదుగనక, పోనీ, తెలుగు నాటకం ఎదేనా తియ్యండి, మరి గత్యంతరం లేదు.

నే—అదే నాకు తోస్తోంది. ఒక వెయ్యి తెలుగునాటకా లున్నాయికాని నాబోటిగాడు వేషం వేద్దాం అంటే మంచిది ఒకటీ లేదండీ.

ని—పోనీ ఒఖ్ఖ ఆదర్శనాటకం మీరు రాసిపారేసి, తయారు చేసిపారేసి, ఆడేసిపారేసి, ఊరుకోకూడదూ?

నే—నిమిషం. నేను నాటకం పుర్రకాల్తో రాసేస్తాను. కాని యుద్ధం మూలాన్ని సందేహిస్తున్నాను.

మ—అదే చిక్కొచ్చింది. పోనీ రాయద్దు. పాతది ఎదేనా తియ్యండి. పద్యాలూ రాగాలూ లేకపోతే ఆ నాటకాన్ని తంప బెయ్యాలి, చూసి మరీ తియ్యండి. మీరు పాడగల్రుగా అన్నట్టూ!

నే—పాడతానుగానండీ, కళాదృష్టితో పాడతాను. వినే వాళ్లు కళాయిదృష్టితో విని, మన్ని వృత్తినటుల్తో పోల్చి, తేలిక చేసి చెప్పులుగిరవ తేస్తారు.

ని—ఒఖ్ఖనాటికీ గిరవ టెయ్యరు. ఇప్పుడు చెప్పులు చాలా ఖరీదు. తెలుసునా?

మ—అయితే మన సభ్యు లింతమం దున్నారు, ఒఖ్ఖ రాగ నాటకమేనా ఆడలేరటండీ! రాగనాటకం లేకపోతే జనం ఛస్తే రారు. సుప్రసిద్ధరాగనటుల్ని వచ్చి, ఉచితంగా, ఒక్క అరగంట, ఏదేనా ఆడిపొండర్రా అంటే రారూ?

నే—వస్తారు. మీరు ఎన్ని వందలు ఇస్తారు పెట్టుబడికి?

మ—నేను ఉచితం అన్నాను.

నే—నేనూ అంతే అంటున్నాను. వందలు రాకపోకల ఖర్చులనిమిత్తంమాత్రమే! ఆడేది ఉచితంగానే!

ని—పోనీ వచననాటకం ఆడిచూస్తేనండీ!

నే—తద్దినంలా ఉంటుంది.

ని—అందుకనే! వార్షికం అన్నా తద్దినమేగా!

నే—ఇన్ని కళలు తెలిసినవాళ్లం, మనం వచననాటకం సుతరామూ ఆడకూడదు, మన పవిత్రసమాజంగడ్డమీద అటువంటి పని జరగనియ్యకూడదు. తెలుగువచనమ్మోహానికి నాటకం ఏమి టండీ, బోడికి విగ్గులాగా!

మ—పోనీ ఎదేనా పొట్టినాటకం ఆడితే!

నే—మనం అంతా పొడుగేగా! పైగా, జనం ఇంకా పొడుగు ఎదిగితే గాని పొట్టినాటకం అందుకోలేరు. పొట్టినాట కాని కిప్పటి జనం బలాదూర్!

ని—కార్యదర్శీ! నువ్వే సమర్థుడవయ్యా! ఏదో కార్య క్రమం చూడు. జనాన్ని ఆకర్షించడానికి ఎవేనా ఉపన్యాసాలు పెట్టిస్తే!

నే—పెట్టించావచ్చు, పద్యాలు చదివించావచ్చు.

మ—వెనక పీష్వానారాయణరావుఫార్సులాంటివి ఉండేవి, అటువంటిఫార్సు ఎదేనా ఆడిస్తే! ముతగరకంఫార్సులు లక్షు ఉంటాయి వెధవ్వి!

నే—నే చెప్తాను వినండి. ఉపన్యాసమూ, కావ్యపఠనమూ, ఫార్సూ- ఈమూడూకూడా మాటలతో పన్లే. అనగా విలవ శూన్యంగా గలవి, గనక మనకి ఖర్చు లేనివి. దేశంలో ఉపన్యాస కులు రకరకా లున్నారు. శూన్యవిషయంమీద ప్రసంగించే వాళ్లూ, నియమితవిషయం పుచ్చుగుని అది తప్ప తక్కిన లోక మంతా ముచ్చటించేవాళ్లూ, విషయం నిమిత్తమాత్రంగా పెట్టుగుని స్వంతదస్తరం విప్పేవాళ్లూ, తమరు చెప్పే గొప్పవిషయాన్ని స్వీక రించని సభని చూసి కోపగించేవాళ్లూ— ఇల్లాగా. వీళ్లల్లో అను భవం అయినవాళ్లు రైలుఖర్చులు ముందు పంపిస్తేగాని రారు. తెలివిలేని కార్యదర్శులు అల్లా చేస్తూంటారు. నేను అల్లాంటి పని చెయ్యను.

ని—మరి?

నే—"నీవంటివాడు ఆంధ్రంలోనూ, భూమిమీదాకూడా లేడూ! నీ ఉపన్యాసం మాఊరిదాకా ప్రవహించింది. మేం అందు లోనే స్నానం రోజూనూ! నువ్వు వచ్చేదాకా ఈ ఊరంతా ఉపోష్యాలుంటారు. పాపం మాటకట్టుకోరు!" అని అతడిమీదు కవిత్వం చెబుతూ రాస్తాను. వచ్చేస్తాడు.

ని—వచ్చి ఖర్చుసొమ్ముకి పేచీ పెడితే?

నే—పెట్టడు. వాడూ చదువుకున్న ఆసామీ కదా! మనంత బరితెగి వీథినిపడతాడా? లోపల ఏడుచు గుంటూ, పనిచేసి పోతాడు. ఒకవేళ నోరుచెడి అడిగినాగానీ

నే—ఆడచ్చు. మీరు దుష్యంతుడు వేస్తారా?

మ—బాబోయ్, అదేమిటండోయి, నేను మాఅమ్మకి ఒక్కణ్ణే కొడుకునిగుడాను.

నే—సంస్కృతనాటకాలు రెండుమూడు హృద్యంగా ఉండేవి ఉన్నా అసలు టైం లేదండీ! విన్నారా! అదే అసలు ఇబ్బంది. అదోటీనూ, ఇంతా తంటాలుపడి మనం చివరదాకా ఆడినా, నూటికి వెయ్యిమందికి అది తెలియదు.

ని—అయితే, మనం ఇంగ్లీషువాళ్లంగనక ఆంగ్లనాటకం కడితే, చుట్టుపక్కల్నించి ఆంగ్లేయులుకూడా వస్తారేమో!

నే—రూఢిగా వస్తార్లెండి, వచ్చి మరి వెళ్లరుకూడానూ! కాని మనకి మాతృభాషాభిమానం లేదని ఎవరేనా అనుకోగల్రుగనక ఇంగ్లీషు మనం మానాలి. సత్తా లేక కాదు, టకటకలాడించెయ్య గలం! తెలుసుగోలేనివాళ్లుకూడా మెచ్చుగుని మరీ పోతారు.

ని—మన కెవరికీ హిందీకూడా రాదుగనక, పోనీ, తెలుగు నాటకం ఎదేనా తియ్యండి, మరి గత్యంతరం లేదు.

నే—అదే నాకు తోస్తోంది. ఒక వెయ్యి తెలుగునాటకాలున్నాయికాని నాబోటిగాడు వేషం వేద్దాం అంటే మంచిది ఒకటీ లేదండీ.

ని—పోనీ ఒఖ్ఖ ఆదర్శనాటకం మీరు రాసిపారేసి, తయారు చేసిపారేసి, ఆడేసిపారేసి, ఊరుకోకూడదూ?

నే—నిమిషం. నేను నాటకం పుర్రకాల్లో రాసేస్తాను. కాని యుద్ధం మూలాన్ని సందేహిస్తున్నాను.

మ—అదే చిక్కొచ్చింది. పోనీ రాయద్దు. పాతది ఎదేనా తియ్యండి. పద్యాలూ రాగాలూ లేకపోతే ఆ నాటకాన్ని తంప టెయ్యాలి, చూసి మరీ తియ్యండి. మీరు పాడగల్రుగా అన్నట్టూ!

నే—పాడతానుగానండీ, కళాదృష్టితో పాడతాను. వినే వాళ్లు కళాయిదృష్టితో విని, మన్ని వృత్తినటుల్తో పోల్చి, తేలిక చేసి చెప్పులుగిరవటేస్తారు.

ని—ఒఖ్ఖనాటికీ గిరవటెయ్యరు. ఇప్పుడు చెప్పులు చాలా ఖరీదు. తెలుసునా?

మ—అయితే మన సభ్యు లింతమం దున్నారు, ఒఖ్ఖ రాగ నాటకమేనా ఆడలేరుటండీ! రాగనాటకం లేకపోతే జనం ఛస్తే రారు. సుప్రసిద్ధరాగనటుల్ని వచ్చి, ఉచితంగా, ఒక్క అరగంట, ఏదేనా ఆడిపొండర్రా అంటే రారూ?

నే—వస్తారు. మీరు ఎన్ని వందలు ఇస్తారు పెట్టుబడికి?

మ—నేను ఉచితం అన్నాను.

నే—నేనూ అంతే అంటున్నాను. వందలూ రాకపోకల ఖర్చులనిమిత్తంమాత్రమే! ఆడేది ఉచితంగానే!

ని—పోనీ వచననాటకం ఆడిచూస్తేనండీ!

నే—తద్దినంలా ఉంటుంది.

ని—అందుకనే! వార్షికం అన్నా తద్దినమేగా!

నే—ఇన్ని కళలు తెలిసినవాళ్లం, మనం వచననాటకం సుతరామూ ఆడకూడదు, మన పవిత్రసమాజంగడ్డమీద అటువంటి పని జరగనియ్యకూడదు. తెలుగువచనమ్మొహానికి నాటకం ఏమిటండీ, బోడికి విగ్గులాగా!

మ—పోనీ ఎదేనా పొట్టినాటకం ఆడితే!

నే—మనం అంతా పొడుగేగా! పైగా, జనం ఇంకా పొడుగు ఎదిగితే గాని పొట్టినాటకం అందుకోలేరు. పొట్టినాటకాని కిప్పటి జనం బలాదూర్!

ని—కార్యదర్శీ! నువ్వే సమర్థుడవయ్యా! ఏదో కార్యక్రమం చూడు. జనాన్ని ఆకర్షించడానికి ఎవేనా ఉపన్యాసాలు పెట్టిస్తే!

నే—పెట్టించావచ్చు, పద్యాలు చదివించావచ్చు.

మ—వెనక పీష్వానారాయణరావుఫార్సులాంటివి ఉండేవి, అటువంటిఫార్సు ఎదేనా ఆడిస్తే! ముతగరకంఫార్సులు లక్ష ఉంటాయి వెధవ్వి!

నే—నే చెప్తాను వినండి. ఉపన్యాసమూ, కావ్యపఠనమూ, ఫార్సూ- ఈమూడూకూడా మాటలతో పన్లే. అనగా విలవ శూన్యంగా గలవి, గనక మనకి ఖర్చు లేనివి. దేశంలో ఉపన్యాసకులు రకరకాలున్నారు. శూన్యవిషయంమీద ప్రసంగించే వాళ్లూ, నియమితవిషయం పుచ్చుగుని అది తప్ప తక్కిన లోకమంతా ముచ్చటించేవాళ్లూ, విషయం నిమిత్తమాత్రంగా పెట్టుగుని స్వంతదస్తరం విప్పేవాళ్లూ, తమరు చెప్పే గొప్పవిషయాన్ని స్వీకరించని సభని చూసి కోపగించేవాళ్లూ— ఇల్లాగా. వీళ్లల్లో అనుభవం అయినవాళ్లు రైలుఖర్చులు ముందు పంపిస్తేగాని రారు. తెలివిలేని కార్యదర్శులు అల్లా చేస్తూంటారు. నేను అల్లాంటి పని చెయ్యను.

ని—మరి?

నే—"నీవంటివాడు ఆంధ్రంలోనూ, భూమిమీదాకూడా లేడూ! నీ ఉపన్యాసం మాఊరిదాకా ప్రవహించింది. మేం అందులోనే స్నానం రోజూనూ! నువ్వు వచ్చేదాకా ఈ ఊరంతా ఉపోష్యాలుంటారు. పాపం మూటకట్టుకోకు!" అని అతడిమీదు కవిత్వం చెబుతూ రాస్తాను. వచ్చేస్తాడు.

ని—వచ్చి ఖర్చుసొమ్ముకి పేచీ పెడితే?

నే—పెట్టడు. వాడూ చదువుకున్న ఆసామీ కదా! మనంత బరితెగి వీధినిపడతాడా? లోపల ఏడుచుగుంటూ, పనిచేసి పోతాడు. ఒకవేళ నోరుచెడి అడిగినాగానీ

మీద పనిచెయ్యడానికి అవకాశా లున్నాయి. ప్రతీచోటికీ కర్త ఛస్తాడా! ప్రహసనం పట్టిచ్చిందా, మనదే ప్రయోజకత్వం. పోయిందా, కర్తని తిట్టిస్తాం.

మ—ఎవడేనా ప్రహసనం రాయడంతోటే నీచుడు. సత్తా ఉంటే గొప్ప వేమన్నా రాయాలిగాని, అశ్లీలపు తుక్కుముక్కలు పోగుచెయ్యడానికి తుంటరి ఎవడైనా సరిపోతాడు.

ని—అల్లాంటి ముక్కలన్నీ కంఠతా పట్టి రెండుమూడు సార్లు మన కార్యదర్శిగారే వేషం వేశారుట, అట్టే తిట్టకండి. వీరు అంతకంటె నీచులని అర్థం అవుతుంది.

నే—ఎంతమాత్రం కాదు. నేను ఆ కర్తతో చెప్పకుండా గుప్తదానం మంచిదిగనక, అతని ప్రహసనాల్లో వేసింతరవాత, కర్తముక్కలయొక్క నీచత్వం పోయి, నామూలాన్ని గౌరవం హెచ్చింది ఆముక్కలకి.

ని—కదందిక్కు ఏదీ లేకపోడంవల్ల జనాన్ని ఆకర్షించడానికి మనం 'ప్రహసనం' తీసుగుంటున్నాంగనక, మరి యాగీ మాని, ఆ ప్రయత్నం ఏదో చెయ్యండి. జనానికి గానమేనా ఉండాలి, హాస్యమేనా ఉండాలి. సార్వత్రికమైనవి మరి అట్టే లేవు.

నే—గానానికి డబ్బు పొయ్యలేం. ఇక్కమాలి హాస్యానికి సొమ్ము గొడవ లేదు. మనంత విద్యాధికులం దాన్ని చేపట్టడమే దాని జన్మకి మహాదశ! మనం ఇస్తున్న గౌరవమే దానికి వెయ్యి వేలు.

మ—సరే. రెండు ఉపన్యాసాలూ, కావ్యపఠనమూ, ఒక నీచపు ఫార్సూ — ఇవన్నమాట జనాన్ని ఆకర్షించడానికి మనం నిర్ణయించుగున్న శబ్దకళలు.

నే—చిత్తం.

ని—మరి సెలవ్. కార్యక్రమం పూర్తిచేసి, అచ్చుకి పంపెయ్యండి.

నే—సరే. అప్పుడేనా. అధ్యక్షుడి మాట తేల్చుగుని మరీ యిస్తాను.

[తరవాతనించి కంగారు యావత్తూ నాదే అయింది. అల్పాహారాల ఏర్పాటు, డిన్నర్ ఖంజాయింపు, సభలో కూర్చోడానికి కట్టుదిట్టాలు, అధ్యక్షుడి బసగురించీ, ఆశ్రయించిన కవుల్నీ ఉపన్యాసకుల్నీ ప్రణాళికలో జొనపడాన్నిగురించీ తంటాలు— ఇల్లాంటివన్నీ నామీదే నిల్చిపోయాయి. ఇవన్నీ ఓయెత్తూ, ఆ మాయధారిప్రహసనం ఓయెత్తూ అయింది. నే నందులో వెయ్యక తప్పిందికాదు. ఆడవేషానికి మొగాడు కుదరక స్త్రీ వచ్చే ప్రహసనం మానుకుని అయిదారు వేషా లుండే ఓ తుక్కుప్రహసనం తీశాం. మా బృందాన్ని కేకేశాం. నామనట్టు, నటయోగి, హాస్యార్ణవం, హాస్యవానరం, నవురేడు మొదలైనవాళ్లని. వీళ్లకి నాకూగుడా ఫార్సులో ఉండగల తుక్కుమాటలతో లెఖ్ఖలేదు. నా మహాత్యం వల్ల జనం నవ్వేస్తారు. నామనట్టు హాస్యకర్త రాసిన వంకరమాటలకి తరిమిణిపట్టి నునుపుచేసి నవ్వించే జీనియస్‌కాని, పార్టు రాదు, చేష్టలేదు, చేతకాదు. నటయోగిది యావత్తూ ఇంగ్లీషునవ్వట, అతడు పల్లెటూళ్లమ్మటా పట్రలమ్మటా పడి పార్సుముక్కలు మాటెట్టుగుని కప్పులూ మెడల్సూ లాగేశాడు. హాస్యార్ణవం ఎప్పుడూ ఇవతలకూడా నవ్వించే మాటలు చెబుతాడుగనక, అతనికి పార్టే అక్కర్లేదు. హాస్యవానరంమొహంకేసి చూస్తే వొర్ధప్పుడుకూడా నవ్వుతూన్నట్టు కనిపించడంవల్లనున్నూ, అతనికి కోపం వచ్చేటట్టు మనం తిట్టినప్పుడు అతడికి మరీ నవ్వుమొహం పుట్టడంచేతనున్నూ, అతణ్ణి తెగతిట్టడానికి ఒక మనిషిని పెడితే చాలు అతడిదంతా నవ్వే. నవురేడు ఎంతమాత్రం గానం రానివాడవడంచేత, హాస్యానికి నిధి అని పేరు పొందాడు. ఇంకా ఇవతల నిత్యకృత్యంలో బూతులు మాట్లాడేవాళ్లనీ, తోరణాలు తెంపేవాళ్లనీ మేం అవసరాన్నిబట్టి ఉపయోగించుగోడానికి నియమించుగుని, ఎంతమంది కూడితే అంతమందితో రిహార్సల్సు వేస్తూ, పేలవంగా ఉన్నట్టు మాకు తోచినచోట్ల మాటలు లాగేస్తూ, చాలా శ్రమ పడ్డాం! నాకు వీలైనప్పుడల్లా వెళ్లి నేను మా అధ్యక్షుడితో పరిస్థితి చెబుతూండేవాణ్ణే గాని, మా కార్యనిర్వాహక వర్గం మళ్లీ కలియలేదు. కార్యక్రమం వెయించేశాను. లండన్ దిగుమతీ అయిన డాక్టర్ అఖండ్‌గారు అధ్యక్షుడు, ఎ. బి. ఘన్ సి. డి. ఖర్‌లు ఉపన్యాసకులు, నవాంకబిరుదకవిగారి కావ్యపఠనం, చివరకి ఫలానా ఫార్సు అనిమాత్రం రాశాం-ఆపేరుతో ఏదైనా సరే ఆడెయ్యచ్చునని.]

*

వార్షికంరోజు వచ్చింది. 'జయప్రదంగా' జరిగిపోయింది. జనం చాలామంది వచ్చారు. చోటు చాల్లేదు. అబ్బో! స్త్రీలూ వచ్చారు. నాట్యకాలు పోయాయికాదూ! ఇక్కడ మేం తేరగా ఆడేవాళ్లం దొరికాంగా! మొదట కార్యక్రమం ముసుగుముసుగుగా ఉందిగాని, క్రమేపీ తెరిపిచ్చింది. ప్రహసనం రాకుండానే నవ్వుతోచ్చారు. అసందర్భాలు జరిగినప్పుడు నవ్వేశారని మా అయిష్టులు అంటారుకాని, రాబోయే ప్రహసనాన్ని తల్చుగుని అని నే నంటాను. నాకు ఓ మెడలిచ్చారు. వద్దంటే విన్నారు కారు. నటయోగికి నామీద కోపం వచ్చింది. నామనట్టు ఉరెట్టుగుంటా నన్నాడు. అయినాసరే నాకు మెడల్ ఇచ్చారు. మొర్నాడు ఊళ్లో ఒక మహారాజు ఈ ప్రహసనంలో అశ్లీలా లున్నాయి, మర్యాదస్తులు వినచ్చునే గాని ఆడకూడ దన్నాడు. అశ్లీలా లెక్కడ అని అడిగాం. అంతటా అన్నాడు. నమస్కరించాం. తను రాలేదు, అల్లా అని విన్నా నన్నాడు. కొన్నిచోట్ల చప్పగా ఉందని మా మేలుకోరేవా రన్నారు. హాస్యకర్తముక్క లవే అని మేం అనేశాం. కొన్నిచోట్ల జోరుగా ఉందన్నారు. ఆ స్థలాలన్నీ మా స్వరచనే అని చెప్పేశాం. తరవాతరోజు పత్రికలో డాక్టర్ అఖండ్‌గారి

అధ్యక్షతకింద మా సమాజవార్షికసభ 'జయప్రదంగా' జరిగిందని పడింది. అంతటితో అయిందనుకున్నాను. ఒక్కొక్కటిచొప్పునే వస్తూండే బిల్లులు చెల్లించుకుని బయటపడడం ఎల్లాగా అని చూస్తూండగా, ఒక ఉత్తరం వచ్చి నా మనశ్శాంతి అంతా పాడు చేసింది. నానాశ్రమలూ పడి, మేం, పోనీ అని జాలిపడి ఓ ఫార్సు ప్రదర్శించాం అన్నానే, ఆకర్తదగ్గిర్నించి! తన ఫార్సుట తనకే హక్కుందిట, ఇంతోటి హక్కూ తనతో చెప్పకుండా పబ్లిగ్గా అది ఆడి మేం భంగపరిచాంట, మాది నేరంట! మొదణ్ణించీ అనుకుంటూనే ఉన్నాను. ఆఫార్సు అసలు తుక్కురకం. కడంవాళ్లు పట్టిట్టారుగాని, లేకపోతే, అంత నాసిరకం నేను తలపెట్టను. ఎంత మంది ఫార్సుగాళ్లు నాకాళ్లమీద పడ్డారూ తమవి ఆడమనీ! వాళ్ల పేరు నిలిచేటందుకు వాళ్లవి మానేసి, నాకు నచ్చినవాళ్లవి వాళ్లతో చెప్పేదేమి టని ఆడేసి-ఈరీతిగా రచయితల్ని అందర్నీ నిత్యమూ గౌరవిస్తూనే ఉంటాను. వీడి కేం వచ్చిందో! ఈమాటు కార్యక్రమంలో వెయ్యకుండా పబ్లిగ్గా ఆడిస్తాను, ఎవడు చూడొచ్చాడూ, వీడివి ఆడద్దని ప్రచారం చేస్తాను. దూరపు ఊళ్లల్లో ఆడొస్తాను, వెనకాలే వస్తాడా? పాండిత్యం లేని ఈమాటలు వాడి ముత్తాత మాటట! పైగా, మేం ఏమి బావుకున్నాం చెప్పండీ, ఇంకోళ్లని ఆనందపరచడానికేకదా మేం తీసుకుంటూ, అతడికి ఇంత ఏడు పెందుకు చెప్పండీ! మేం ఏమీ లాభం పొందలేదే! నీచత్వం అంటే ఇల్లా ఉంటుంది. కష్టపడి ఉన్నానేమో నాకు ఒళ్లు మండి పోయింది. తక్షణం మా నటబృందాన్నీ, మహాజనుణ్ణీ కేకేశాను. అప్పుడే నిరంజనంకూడా వచ్చాడు. ఆఉత్తరం అందరికీ చూపించాను.

ని—ఇది చిక్కేనండీ! అతడికి రాయకపోయారా?

నే—ఇదోటా! నేను లోగడ మూడుసార్లు ఆడాను. అప్పుడు ఏమయాడు వీడూ?

ని—ఆసంగతి అతనికి తెలియదేమో!

నామ— నేను బోలెడుచోట్ల వాక్యాలు దిద్ది వాటికి మెరుగుపెట్టి అందులో ఏకోశాన్నీ స్ఫురించని హాస్యచేష్టలు చేసి, చచ్చి చెడి, జనాన్ని నవ్వించాను. అంత శ్రమా పడితే నాది నేరమా? వీడా అల్లా అనడం!

నట—నేను ఇదే ఆడి మెడల్సుకూడా పుచ్చుగున్నాను. ఇల్లా అని తెలిస్తే ఈ దిక్కుమాలి ముక్కలు కంఠతా పట్టక పోదునే? ఛీ, జిహ్వ కాలిపించుగుంటా!

ని—తొందరపడకు. ఎక్కడని కాలిపిస్తావ్? నీ పెదివి మొదలు గుండెవరకూ ఆదిక్కుమాలి ముక్కలువ్యాపించిఉన్నాయి.

నట—ఏడిశాయి.

నే—ఆరచన అతనిదిట.

నట—ఏడిసింది! ఇందులో ప్రతిముక్కా చెత్తరకపు నిఘంటువులోకుడా ఉంది. రచన వాడిదేమిటీ?

నామ—చాలా మాటలు నిఘంటువులోకుడా లేవు. కుళ్లి పోయిన పాతఫక్కీ బజారు సరుకు. అధముడుకుడా ఇంతకంటె ఆరిందాగా రాయచ్చు.

నామ—నే నల్లాంటి ఫార్సులు యాభై రాస్తాను ఎడంచేత్తో.

నట—నేను రాసి ఎవళ్లకీ చూపించను, లాగేస్తారు.

నామ—అసలు ఇతర ప్రహసనాలు లక్ష ఉన్నాయి. ఇదే ఫార్సా, బోడిఫార్సు!

ని—అల్లాంటప్పుడు, ఈచవటమాటల ఫార్సే దిక్కుగా మీ రెందుకు బయల్దేరారయ్యా?

నామ—మా మంచితనంకొద్దీనూ! వాడిపేరు కొంచెం ఈ ప్రాంతాల మూఢుల్లో ప్రచారంచేసిపెడదాం, అహోరిస్తున్నాడని.

ని—మీతో అహోరించాడా?

నట—లేదు. మేం జాలివెయ్యగానే, ఆగలేం! వెంటనే సత్కరిస్తాం! మేం ఏమీ విలువ కోరలేదే? వాడిదేగా పేరూ?

నే—ఆ పేరు అందరికీ తెలుసునుగదా, ఇంకా వేస్తే ఓఘాయిత్యం, పైగా కాగితంకరువురోజుల్లో జాగా కుశలం అని చెప్పేసి కార్యక్రమ పత్రాల్లోకుడా అతని పేరు మేం రాని య్యేందే! జనం ఒక వేళ ఆటని తిడితే, అతడిపేరు రుమగ్గా ఉండడం మాకంటె అతడికి ఎంత నయమో తెలుసా!

ని—అతనికి మీరు మొదటే రాయవలిసింది. మనం అర్థాలమో అనర్థాలమో అతనికి తెలియద్దూ! పొద్దైతే?

నే—అందుకనే కాదుటయ్యా, అతని పేరు లాగేసిందీ! ఎవడేనా ఆబుక్కు చదివి వస్తాడేమో అనే భయంచొప్పునా!

ని—హక్కు వొదులుకోమనడం న్యాయమా?

నే—ఉందని స్పష్టంగా అత డేడవవద్దుటయ్యా! ఆ మాటల ఆస్తి వాడిదనీ!

ని—అల్లా ఉంటుందే!

నే—లేందే!

ని—మీరు చదువుకున్నవాళ్లు గదా అని ఊరుకునిఉంటారు. "సర్వస్వామ్యసంకలితం" అని ఉంటుంది.

నే—ఓరి దాని మొహంమండా! దాని అర్థం ఇదా!

ని— అయిఉండాలి కొంతవరకు. నేరాలూ శిక్షలూ ఎందుకు, మీరు కృతజ్ఞతకోసం గుడా తెలియపరచవచ్చును గదా—అనుభవం గల విద్యావంతులు!! కర్తమాటలవల్ల నటుడు పుడతాడు. మీరు ప్రత్యక్షం చేసే ఆనందం గురించి వినడానికి కర్త తగడా?

నే—సరే, యిప్పు డేమిటంటారు?

ని—మామూలు ప్రకారం చేసెయ్యండి. ఊరుకోమనండి. ఖర్చులేని పనేగా!

నే—సరే. మీరు రాయండి. చెప్తాను క్షమాపణ.

ని—రాస్తాను. "కర్తకు— నిజమే. మీరు ఏడవవద్దు. ఏం జేస్తాం? మీకు గౌరవం తేవాలని మేంపడ్డ శ్రమకి మీరుచూపిన కృతఘ్నతవల్ల రోజులు ఎల్లాంటివి వచ్చాయో మీరు చూపించారు! ఇష్టులమీద ఎవడేనా ఈపని చేస్తాడా? మీయందు ఎంత అభిమానం ఉండడంచేత మీ పేరు నోటీసులో లేకుండా చేశామో మీ కేం తెలుసూ! కొద్దివాళ్ల పేర్లుమాత్రమే అందులో వేసి, గొప్పవాళ్ల వన్నీ తీసేశాం. అందుకని మీ పేరు దాల్లో లేదు. అదికాక, మాకు మరో దిక్కు లేక మీ దిక్కుమాలి మాటలు ఆడుతున్నాం అని మొదట్లోనే మీకు రాసిఉండవలిసిందే. ఆ రాయకుండా ఉండడానికి కూడా గొప్ప కారణం ఉంది. యథార్థం చెప్పాలంటే, మీ రచన దిక్కులేని తెలుగు భాష. పద్యమేనా కాదు, రాగమేనా కాదు, గ్రాంథికమేనా కాదు, ఉన్నతభావరహితం, పాండిత్యశూన్యం, అందరికీ తెలిసిన ముక్కలూ, వీథులో దొర్లే పడికట్లు! అందులోనూ ఎందునా బొందని నీచం అని పెద్దలంతా ఖాయపరచిన హాస్యంతో కూడిన పాకం! ఇటువంటి రచన చేసిన మీకు మేం అనుమతి గురించి రాయడంకంటె మానేస్తేనే మీకు గర్వం తగ్గుతుందేమో అని మాకు తోచి, మీ మేలుకోసమే మీ పేరు విసర్జించాం గనక ఆ మేలు స్మరించుగుని మీరు మాకు కృతజ్ఞులై ఉండాలి. 'ఫార్సు' అంటే తుక్కుముక్కలేగదా, మీతో చెప్పే దేమిటని చాలాచోట్ల మీ ప్రదర్శనాలు ఆడుతున్నారు. నాసలహా ఏమిటంటే, మీరు ఆడడానికి వీలులేనివిగాని, ఇవి ఆడితే మనకి మాట దక్కదు రంగంమీద మరణమే అని నటులు అనుకునేవిగాని రచించండి. అల్లా చేస్తే మీ కీబాధ తొలిగిపోతుంది. మన్లో మనమాట! మీరు రాసినవాటికన్నింటికీ కూడా ఆడడపుదోషం పట్టిందంటారా, అయిందేదో అయింది, అచ్చేసినవేవో అచ్చేశారు, మరి అచ్చు వెయ్యకండి. మేం ఎంతో సత్కారణం అని చేసిన పనినే మీరు గొప్ప తస్కరణం అని అంటున్నారుగనక, మాట తడబడుతూన్నది మీరేను! మేం సత్కరించకమానం.

ఇట్లు విధేయుడు—"

ఇది నేను పుచ్చుగుని మర్నాడు కర్తకి పారేస్తానన్నాను. మేం ఎవళ్లదార్ని వాళ్లం వెళ్లిపోయాం. నే నాఉత్తరం పోస్టులో వేశానని మావాళ్లందరితోటీ చెప్పేశాను. చెప్పానేకాని వెయ్యలేదు. మంచి చెయ్యడానికి అనుమతిట విన్నారా? చూశారా మా శ్రమకి ఫలితం? ఆనందం వృద్ధిచెయ్యడానికి మావంటి త్యాగులు నడుంకట్టగా, మాటలగురించి పట్టింపులు పోయే అల్పులున్నారు. ఔర! తుక్కోజీముక్కల్లో ఉందని చెప్పబడే హక్కువల్ల మాకెంత చిక్కొచ్చిందో! కానీండి, మహామహావాళ్లకి తప్పలేదు, మాకూ తప్పలేదు.



సృష్టివైచిత్రి—'కంగారూ' మృగము